కథ

# ట్రాన్స్‌ఫర్

- వియోగి

రామారావు తన మిత్రులందరికీ చెప్పుకున్నాడు.

"ఏమనుకుంటున్నారో ఏమో! ఈ రామారావును ఇకమీదట ఇంత యిదిగా కలవలేరు. మాట్లాడాలంటే ఫోన్ చేయాల్సి వస్తుంది. లేదా రెండొందలు ఖర్చు పెట్టుకుని రావాల్సివస్తుంది"

"అదేం! ఎదురుగా వున్న మనిషితో సెల్‌ఫోన్ ఎందుకు చెయ్యాలి!" శివరావు సందేహం.

"అదికాదోయ్! మనం ట్రాన్స్ఫరై వెళ్లిపోతున్నాం!" గర్వంగా చెప్పాడు.

"ఆపవయ్యా! నీ బోడిజోకులు. అరవైఅయిదు సంవత్సరాలు నీకు. రిటైరై ఏడు సంవత్సరాలయింది. ఈ వయసులో నీకు ట్రాన్స్ఫరు ఒకే చోటికి వస్తుంది. అంతే!" మిత్రుడు కోటేశ్వర్రావు వెటకారంగా అన్నాడు.

"లేదు. ట్రాన్స్ఫరు నాకని కాదు. నా కొడుక్కి. వాడితో పాటు నేను కూడ. ఒంటి లింగ శొంఠి కొమ్ములాగా మేమిక్కడుండి ఏం చేయాలి?" రామారావు వివరించాడు.

"ఓర్నీ! అబ్బాయికి బదిలీ అయిందన్నమాట! అవునులే నీకు ఏకైక సంతానం వాసు. వాడితో పోతావన్నమాట" నిరాశగా చెప్పాడు శివరావు.

"అవును మరి ఈ వృద్ధాప్యంలో వీళ్లిద్దరు ఇక్కడుంటే రేపేదన్న అవసరం వస్తే చూసేవాళ్లు ఎవరు? కొత్త కోడలు బాగుందా!" అడిగాడు కోటేశ్వర్రావు.



"అదృష్టమంటే నీదోనోయ్! శ్రీరాముడిలాంటి కొడుకుకు, సీతమ్మలాంటి కోడలు దొరికింది" శివరావు మెచ్చుకున్నాడు.

"మా కోడలు కాలుపెట్టిన వేళావిశేషం. వాడికి ప్రమోషను, ట్రాన్స్ఫరు ఆరునెలలు తిరక్కుండానే వచ్చేశాయి. అయినా నాకీ ఊరూ తెగ బోరు కొట్టేసిందోయ్! హైదరాబాద్ అయితే రోజుకో చోటుకు పోవచ్చు కాలక్షేపానికి" చెప్పాడు రామారావు.

"ఇంతకీ ఎప్పుడు వెళ్లాలి?" అడిగాడు శివరావు.

"అబ్బాయి హైదరాబాద్ వెళ్లాడు. అక్కడ బాగున్నదైన యిల్లు అద్దెకు తీసుకుని వస్తానని. ఈలోగా కోడలు పుట్టించినుంచి వస్తుంది. అప్పుడు అందరం వెళ్లిపోతాం. మహా అయితే ఓ పదిపదిహేనురోజులు ఇక్కడ ఉంటాం" చెప్పాడు రామారావు.

"ఒరే మమ్మల్నీ మర్చిపోమాకు. రాజధానికదా. ఏవన్నా పన్లు పడితే మేము వస్తూ ఉంటాం. మీ యింట్లో దిగొచ్చుగా!" కోటేశ్వర్రావు అడిగాడు.

"తప్పకుండా! అంతకంటే మాకేం కావాలి!" మనస్ఫూర్తిగా చెప్పాడు.

అది ఒక పార్కు. సాయంత్రం అయ్యేసరికి వృద్ధులంతా అక్కడికి చేరతారు. అలా రామారావుకు అక్కడ పెద్ద సర్కిలే వుంది. అతన్ని అందరూ ఈర్ష్యతో చూస్తున్నారు.

శాంతమ్మ కూడా ఇరుగుపొరుగుకు చెప్పేసింది.

"పిన్నిగారు! మీకు సిటీలో ఏదన్న అవసరం వస్తే రండి. మేముంటాం. మావాడు ఏమీ అనుకోడు"

"ఈ వాతావరణం నాకు బోరు కొట్టేసింది. కూపస్థ మండూకంలాగా ఎన్నాళ్లుంటాం. అది సిటీ.. వెరైటీగా ఉంటుంది"

"అసలు మావారికి హైదరాబాద్ అయితే బాగుండేదని నేను ఎప్పుడు అనుకుంటూ ఉండేదాన్ని. కాని ఆయనకు ఆ అవకాశం రాలేదు. ఆ ఊరిగాలి పీల్చకుండానే పోతావేమోనని బెంగపడ్డాను. ఇప్పుడు మా చంటివెధవకి ట్రాన్స్ఫరు వచ్చి మా కోరిక తీరబోతున్నది"

"మీ కోడలు బంగారం! గొడ్డొచ్చిన వేళ, పిల్లొచ్చిన వేళ అంటారు. మీకు బాగా అచ్చొచ్చింది. పిన్నిగారు మా కోడలు అందరి కోడళ్లలాంటిది కాదు. వినయం, విధేయత, పెద్దా చిన్నా తారతమ్యం బాగా తెల్సు."

"మా కుర్ర సన్నాసి. నేను గీసిన గీటు దాటడు. ఇంక వాడి పెళ్లామా, వాడు ఎంత చెబితే అంతే!"

ఇలా శాంతమ్మ కబుర్లు దొర్లుతూ వుండేవి పక్కింటి పిన్నిగారితో. ఎదురింటి వెంకాయమ్మతో, దాపునున్న లీలావతమ్మతో, ఇంకా కనకమహాలక్ష్మమ్మతో, సుబ్బాయమ్మతో...

ఎదురుచూసిన రోజు రానే వచ్చింది.

కొడుకు హైదరాబాద్ నుంచి వచ్చాడు. అదేం చిత్రమో, అతను వచ్చిన గంటకే కోడలు కూడా పుట్టింటినుంచి వచ్చింది. అతని పేరు రాముడు, ఆమె పేరు రాధ. ఈడుజోడూ కూడా. కొత్త దంపతులు.

"ఏరా వాసు! అంతా బాగా జరిగిందా?" రామారావు అడిగాడు.

"అయ్యో! ఎంత చిక్కిపోయావురా!" తల్లి మనసు.

"మామయ్యగారు కులాసానా! అత్తయ్యగారు మీ ఒంట్లో నెమ్మదిగా ఉందా!" రాధ పలకరింపు.

భోజనాలు అయిపోతున్నాయి. నలుగురు కూర్చుని తింటున్నారు డైనింగ్ టేబుల్ దగ్గర.

"ఇంతకీ వాసు, హైదరాబాద్‌లో ఇల్లు పెద్దదా!" రామారావు అడిగాడు.

"చిన్నదేనండి నాన్నగారు" చెప్పాడు.

"ఆ! ఏవో రెండు గదులు. ఒక వరండా సర్దుకుపోవాలి!" చెప్పాడు

"అద్దె ఎంత?" రామారావు.

"పదిహేనువందలు'

"అబ్బో! ఎక్కువే. అంత చిన్న ఇంట్లో మనం ఉండాలన్నమాట!" శాంతమ్మ దీర్ఘం తీసింది.

"ఇక్కడి ఊరుతో పోలిస్తే ఎలా. అక్కడి వాతావరణం అక్కడి మనష్యులు, కలకత్తాలో అయితే రూము కూడా దొరకదట" రామారావు చెప్పాడు చెయ్యి కడుక్కుంటూ.

"ఇంతకీ ఎప్పుడు వెళ్లాలిరా!" అడిగింది శాంతమ్మ.

"ఏముందమ్మా! ఓ రెండురోజుల్లో వెళ్లాలి. తర్వాత మంచిరోజులు లేవు. అక్కడ ఇల్లు సర్దుకుపోవాలి!" వాసు.

"సరే! రేపటినుంచే ప్యాకింగు చేద్దాం" శాంతమ్మ.

"అద్దెకొస్తామంటూ తెగ తిరిగిపోతున్నారు, మన ఇల్లు అసలే సెంటర్లో వుందికదా. అద్దెకు మంచి డిమాండు. రెండు వేలు చెప్పా!" రామారావు చెప్పాడు.

"ఏంటి ఒక పోర్షనుకు రెండువేలా!" వాసు

"అదేంట్రా. కాస్త పెద్దదీ తీసుకోమన్నాంగా. మనదంటే సొంతయిల్లు అనుకో... ఇంతదీ కాకపోయి కాస్త వసతి ఉండేటట్లు తీసుకున్నావా?" శాంతమ్మ అడిగింది ఆదుర్దాగా.

"లేదమ్మా! అది సిటి కదా! ఇళ్లు దొరకడం చాలా కష్టం. అబ్బో రెంట్లు ఆకాశాన్ని అంటుతున్నాయి" చెప్పాడు వాసు.

"ఇంతకీ ఇల్లు దొరికిందాండీ" రాధ గునుస్తూ అడిగింది.

## సౌందర్యసాధనాలు హాని చేస్తాయట!


మహిళల బలహీనత సౌందర్యసాధనాలని అందరూ అంగీకరించే విషయమే. మరింత అందంగా కనిపించేందుకు రకరకాల సౌందర్యసాధనాలను వాడుతున్నారు అన్ని వర్గాల మహిళలూ. కానీ వీటి వాడుక విపరీతమైతే ముటుకు, దుష్పరిణామాలు కలుగుతాయంటున్నారు అమెరికా పరిశోధకులు. కొన్ని ప్రత్యేకమైన సౌందర్యసాధనాల్లో పెథాలేట్స్ అనే రసాయనం వున్నదనీ, దాని వల్ల సంతానోత్పత్తికి హాని కలుగుతుందనీ, పుట్టే బిడ్డల్లో రకరకాల దోషాలు కలుగుతాయనీ అంటున్నారు. కనుక అవసరమైనప్పుడు తప్ప మిగిలిన సమయాల్లో మేకప్ అసల్లేకపోవటం మేలని సలహా ఇస్తున్నారు.

ఎస్.



## ఆమీర్‌ఖాన్-రీనా విడాకులు

కోక్ అడ్వర్టయిజ్‌మెంట్‌లో తనతో చేసిన నటితో ఆమీర్‌కు సంబంధాలున్నాయని ముందు వినిపించింది. అటు పైన ప్రీతీజింటాతో అన్నారు. ఇప్పుడు లేటెస్ట్‌గా రచయిత్రి జెస్సికాహైన్స్‌తో వున్న గాఢసంబంధం వల్లనే, ఆమీర్ భార్యకు విడాకులిచ్చాడని వినిపిస్తున్నది. పిల్లలను తీసుకుని 2001 అక్టోబర్‌లోనే రీనా తల్లి గారింటికి వెళ్ళిపోయింది. తరువాత బాంద్రాలోని ఓ పోష్ ఏరియాలో విడిగా ఓ పెద్ద అపార్ట్‌మెంట్ కొనుక్కుంది. విడాకుల ఫలితంగా పిల్లలను ఆమీర్ ప్రతి సోమ-బుధ-శుక్రవారాల్లోనూ కలుసుకోవచ్చు. ఇద్దరి చదువులు, ఆరోగ్యం వగైరా తల్లిదండ్రులు ఇద్దరూ



చూసుకునేలా ఏర్పాటైంది. 'దిల్ హై కి మానేతా నహీ' చిత్రం తరువాత పూజాభట్‌తో చనువుగా తిరుగుతూ, భార్యనసలు పట్టించుకోకుండా వుండేవాడు ఆమీర్. అప్పుడు రీనా వెళ్ళి దెబ్బలాడి మరీ తీసుకొచ్చింది ఇంటికి. కాస్త బుద్ధిగా వున్నాడనుకుంటే ఇహనిప్పుడు ప్రీతీజింటాతో మరో ప్రేమాయణం ప్రారంభించాట్ట. పదహారేళ్ల కాపురం తరువాత ఆమీర్ చిన్నపిల్లాడిలా ప్రవర్తించాడనీ, అందుకనే కాపురం కొల్లేరైందనీ జనం చెప్పుకుంటున్నారు.

ఎస్.

ఆశ్చర్యపోయాడు.

"అబ్బే! ఇది కుగ్రామం కదా! రెండుపోర్షన్లు కలిపి!" రామారావు.

"అయ్యో! రెండూ యిస్తే మీరెక్కడ ఉంటారు!" రామారావును ఆశ్చర్యంగా అడిగాడు వాసు.

"భలేవాడివే! నీతోనే మేమూ. నువ్వు అక్కడ వుంటే ఇక్కడ మేమెలా ఉంటాం. నిన్ను విడిచి ఆయన ఒక్కరోజు కూడా ఉండలేరు" శాంతమ్మ చెప్పింది చురుగ్గా.

"ఆ! వస్తే బాగానే ఉంటుంది కాని. ఇల్లు చిన్నది. నాన్నగారికి వసతిగా ఉండదు. సిటీ రష్‌లో ఎలా నెగ్గుకొస్తారు. బస్సులు ఎక్కడం దిగడం కష్టం. ఇంత ధారాళంగా గాలి వెలుతురూ వుండవు. ఇంత హాయిగా నీరు ఖర్చుపెట్టుకోలేం. రేషన్‌లాగా వాడుకోవాలి!" నసిగాడు వాసు.

"మాకంటే తప్పేదు కదండీ! హాయిగా వున్న మిమ్మల్ని ఎందుకు ఇబ్బంది పెట్టాలి! మీరు ఇక్కడే వుంటే, మీకు హాయిగా వుంటుంది. మేమూ అడపాతడపా వచ్చిపోతుంటాము" వినయంగా చెప్పింది రాధ.

శాంతమ్మ నెత్తిన పిడుగుపడ్డట్టయింది.

రామారావు షాక్ తిన్నాడు.

"మీ కిబ్బంది లేకపోతే నాకేం యిబ్బంది ఉండదు" రామారావు చెప్పాడు.

వాసు దీర్ఘాలోచనలో పడ్డాడు. చెయ్యి కడుక్కుని గదిలోకి వెళ్లాడు. ఓ రెండు నిమిషాలకు రాధ కూడా అతని గదిలోకి వెళ్లి తలుపేసుకుంది.

శాంతమ్మ వంటిల్లు కడిగి సర్ది వచ్చింది ఓ అరగంట తర్వాత రామారావు పడుకున్న మంచం దగ్గరకి. ఆయన ఎటో చూస్తున్నాడు.

"ఏమండీ! ఇది వీడికి పుట్టిన బుద్ధేనా! మనల్ని వద్దంటాడేమిటి!"

"అదే నాకు అర్థం కావడం లేదు. వాడికి ట్రాన్స్‌ఫరు వచ్చినప్పుడు కూడా అలా అనలేదు. మీరేం దిగులు పడకండి నాన్నగారు. మంచి యిల్లు తీసుకుని మిమ్మల్ని తీసుకునిపోతాను అని అన్నాడు గదా!" అయోమయంగా అన్నాడు.

"ఏమండీ! వాడ్ని చూడండి నేను బతకలేనండీ!" శాంతమ్మ ఏడ్చింది.

"పిచ్చిదానా! నేను మటుకు బతకగలనా! మనకున్న ఒకేఒక నలుసు వాడే కదా! కోడలు కడుపున ఓ కాయ కాస్తే వాడితో ఆడుకుంటూ ఈ జీవితం లాగించేద్దామనుకుంటున్నాం గదా! వాడి బాధ వాడికి పెద్ద ఇల్లు దొరకలేదనే!" రామారావు చెప్పాడు.

"అంతేనంటారా!" శాంతమ్మ ఆశగా అడిగింది.

"అంతేనే! వాడి మనసు మనకు తెలియదూ. ఒక్కరోజు మనల్ని చూడంది వాడికి పిచ్చెక్కిపోదు. మనల్ని వదిలి వెళ్లాల్సి వస్తుందనే కదా డిపార్టుమెంట్‌లో చాలా క్యాంపులు కూడా వెళ్లంది" రామారావు ధైర్యం నూరిపోశాడు.

"చిన్నప్పటి నుండి కంటికి రెప్పలా పెంచాను. మనం తిన్నా తినకపోయినా వాడికేం లోటు జరుగకూడదని ఎంత కష్టపడ్డాం. మంచికోడలు రావాలని ఎన్ని సంబంధాలు వెతికాం. అటు ఏడుతరాలు, ఇటు ఏడుతరాలు చూసి చేసుకున్నాం" కళ్లనీళ్లు పెట్టుకుంది.

రామారావు ఓదార్చాడు.

తెల్లారింది. వాసు, రాధ సర్దుడు కార్యక్రమం మొదలుపెట్టారు. శాంతమ్మ కూడా సామాన్లు సర్దడం మొదలుపెట్టింది తమ ట్రంకుపెట్టెలు, జాడీలు అన్నీ సర్దసాగింది.

"అమ్మా! అవన్నీ ఇప్పుడెందుకమ్మా!" చికాగ్గా అడిగాడు వాసు.

"అదేంటి అన్నీ ఇక్కడ వదిలేసిపోతామా? అద్దెవాళ్లు పాడుచెయ్యరూ?" శాంతమ్మ చెప్పింది.

"అవున్రా వాసు! ఈ సామాన్లన్నీ ఒక గదిలో వేసి ఉంచుదాం. మనకు కావల్సినవి మటుకు తీసుకుపోదాం" రామారావు చెప్పాడు.

"మీకెలా చెప్పాలో నాకర్థం కావడం లేదు. ఆ యిల్లు చాలా చిన్నది. రెండు మంచాలు వేస్తే ఆ గదిలో నడవలేం. ఇంత సామాన్లు ఎలా పట్టుకుపోతాం" చెప్పాడు వాసు.

"అది కాదురా! ఉన్నంతలో సర్దుకుపోవాలి మరి ! తప్పదుగా" "అత్తయ్యగారు! కాస్త పెద్దయిల్లు దొరికినతర్వాత మిమ్మల్ని పిల్చుకుపోతాం. అప్పటిదాకా యిక్కడే ఉండండి" తియ్యగా చెప్పింది రాధ.

"అది కాదమ్మా రాధమ్మా! మావాడు మమ్మల్ని వదిలి ఒక్కరోజు కూడా ఉండలేడు. పైగా మేము కూడా వస్తే అందరం కల్సి పెద్దయిల్లు కోసం వెతకచ్చు. వాడు ఆఫీసుకుపోయినా మేమిద్దరం వెతుకుతాం!" రామారావు.

"అయ్యో! మీ పిచ్చి మీకానందం. ఆయనకేమీ నోట్లో నాలుకలేదు" రాధ సణుక్కుంది. బెడ్‌రూమ్‌లోకి దూరి తలుపేసుకుంది.

రామారావు, శాంతమ్మా వాసును నిలదీశారు.

"అరే! వాసూ! మేము రావడం నీకిష్టమేనా?"

"అయ్యో! తల్లిదండ్రులు రావడం ఏ కొడుక్కి ఇష్టముండదు. కాకపోతే పరిస్థితులు అర్థం చేసుకోండి. ఆ ఇల్లు వసతిగా లేదు.

రైలు పెట్టెల్లాగా వరుసగా ఉంటాయి మూడు గదులు. పైగా కొత్త కాపురం. ప్రైవసీ కావాలి!" తలొంచుకుని చెప్పాడు.

"హారి! అడ్డాలనాడూ బిడ్డలుగాని, గడ్డాలనాడు బిడ్డలా అని ఊరికే అన్నారా!" శాంతమ్మ కోపంగా అంది.

"వాసూ! మీ ప్రైవసీ కొచ్చిన ఇబ్బందేం ఉండదు. ఇంకో యిల్లు దొరికేదాకా మేము వరండాలో పడుంటాంలే!" దీనంగా అన్నాడు రామారావు.

తన భర్త అంత దీనంగా మాట్లాడ్డం శాంతమ్మ ఎప్పుడూ వినలేదు అంతకుముందు.

"నే చెబుతున్నా కదు నాన్నగారు. ఇల్లు మంచిది దొరకంగానే మిమ్మల్ని తీసుకుపోతాం. అప్పటిదాకా కాస్త ఓపిక పట్టండి" వాసు బతిమాలుతూ చెప్పాడు.

"ఛీ! వీడు నా కడుపున చెడబుట్టాడు. ఇది వీడికి పుట్టిన బుద్ధి కాదు. ఆ వగలమారిదే! ఎప్పుడూ తలుపు వేసుకుంటూ ఉంటే ఇలాంటిదేదో అవుతుందని అప్పుడే అనుకున్నా!" శాంతమ్మ అంది.

"అదేం కాదమ్మా! అర్థం చేసుకో!" వాసు వారించాడు.

తలుపులు బార్లా తెరుచుకుని రాధ ఉగ్రరూపం దాల్చి వచ్చింది. "ఛీ! ఏం మనుషులండీ మీరు. పెద్దవాళ్లు పెద్దబుద్ధులు కలిగి వుండాలి. కొడుకు కోడలు సుఖపడితే ఓర్చుకోలేరు. ఒక పడుచు వచ్చింతర్వాత 'కృష్ణారామ' అంటూ ఓ మూల పడుండాలి గాని తగుదునమ్మా అంటూ అన్నిట్లో వేలు పెడతారు. ఇల్లు చిన్నదంటే అర్థం చేసుకోరేం! అంత ఉండలేనివాళ్లు మీవాడికి పెళ్లెందుకు చెయ్యాలి. అమ్మకూచిలా ఉంచి పెళ్లీ పెటాకులు లేకుండా చూసుకోవాల్సింది" గబగబా దులిపేసి తలుపులు వేసుకుంది రాధ.

శాంతమ్మ నిశ్చేష్టురాలైపోయింది. ఆమె కళ్లెంబడి బొటబొట కన్నీళ్లు రాలాయి. రామారావుకూడా స్టన్ అయినా ముందస్తుగా తేరుకున్నాడు. శాంతమ్మను తన గదిలోకి తీసుకుపోయి మంచంమీద కూర్చోబెట్టాడు.

"సారీ! రాధకు ఆవేశం ఎక్కువ!" వాసు చెప్పాడు చింతిస్తూ.

"ఛీ! పెళ్లాన్ని అదుపులో పెట్టుకోలేని వాడివి నువ్వు ఒక మొగాడివా! నా కడుపున చెడబుట్టావు!" శాంతమ్మ రోషంగా అంది.

"అది కాదమ్మా! రాధ గారాబంగా పెరిగింది. తన మాటకు ఎదురు చెబితే తట్టుకోలేదు. నా మొహం చూసి మా ఇద్దర్నీ క్షమించు" అని చెప్పి వాసు తన బెడ్‌రూమ్‌లోకి వెళ్లిపోయాడు.

రామారావు ఓదారుస్తూనే ఉన్నాడు శాంతమ్మని. మూడయినా ఎవరూ భోజనానికి లేవలేదు. తనే శాంతమ్మను డైనింగ్‌టేబుల్ దగ్గరకు తీసుకొచ్చాడు. వాసు వచ్చాడు గాని ఎంత బతిమాలినా రాధ రాలేదు అన్నానికి.

"అమ్మా రాధా! అలాగే కానియ్యమ్మా! పెద్దయిల్లు దొరికింతర్వాతే వస్తాంలే!" శాంతమ్మ చెప్పింది బాధగా.

అప్పుడొచ్చింది రాధ భోజనానికి. ఎట్లయినా వినయశీలికదా. పెద్దమాటలంటే గౌరవం, భక్తి ఉన్నాయి అని మురిసిపోయాడు వాసు. మొత్తానికి భోజనాలు కానిచ్చారు.

మరునాడు వాళ్లు వెళ్లిపోయారు సామాన్లతోటి. "బాబూ! వీలైనంత తొందరగా మమ్మల్ని తీసుకుపో. నిన్ను చూడంది మేం ఉండలేం" శాంతమ్మ చెప్పింది కన్నీళ్లతో.

"నాకూ అంతే కదమ్మా!" వాసు చెప్పాడు.

"వాసూ! నా అంతటివాడి వయ్యావు. నీకు మంచి ఏదో చెడు ఏదో తెలుసు. నీకు ఒక నలుసు పుడితే తెలుస్తుంది మా బాధ. నువ్వు పుట్టినప్పటి నుండి నిన్ను విడిచి ఉండలేదు. అర్థం చేసుకుని తొందరగా పెద్దయిల్లు తీసుకో. ఈలోగా వారంకొకసారి అన్నా వచ్చి వెళుతూ ఉండండి" రామారావు కన్నీరు ఆపుకుంటూ చెప్పాడు.

"అయ్యో! మాకు మటుకు ఉండదుటండీ! అలాగేనండి. వస్తాం" రాధ వినయంగా చెప్పి ఇద్దరి కాళ్లకు నమస్కరించి సెలవు తీసుకుంది.

వాళ్లు వెళ్లిపోతుంటే తన ప్రాణాలే పోతున్నట్లు బాధపడింది శాంతమ్మ.

చిన్నప్పుడు తెలియక గుండెలమీద తన్నాడు వాసు. ఇప్పుడు తెల్సి తెల్సి తన్ని పోయినట్లు బాధపడ్డాడు రామారావు.

000


"వెధవ సిటీ! మనకు పడదు. అబ్బో! ఒకటే వాతావరణ కాలుష్యం. రోడ్ల మీద ప్రమాదాలు జాస్తి! బస్సుల్లో వేలాడుతూ పోవడం మన వలన కాదు. అయినా అదేం రష్షండీ బాబూ! హాయిగా ఉన్న ప్రాణానికి లేనిపోని తిప్పలు కదూ!" తన మిత్రబృందం దగ్గర వాపోయాడు రామారావు.

"పిన్నిగారు! సిటీ సిటీ అంటే సంబరపడ్డా కాని... పైన పటారం లోన లొటారంట! నీళ్లకు క్యూలో నిలబడాలిట! బస్సులకోసం గంటలు

## అసలు సంగతేమిటి?

ముందు తల్లి జయకిష్టం లేకపోయినా కరిష్మాకపూర్‌ను పెళ్లాడాలనుకున్నాడు స్మాల్ బీ అభిషేక్ బచ్చన్. నిశ్చితార్థం కూడా ప్రకటించేశాక రకరకాల వార్తలు వినిపించాయి. కరిష్మ తల్లి బబిత, కరిష్మ సినిమాల్లో చేయటం మానేస్తుంది కనుక ఆమె భవిష్యత్తు కోసం బిగ్ బీని అభీ పేరిట వున్న ఆస్తులన్నీ ముందే రాసిమ్మందని ఒక వార్త. తరువాత తన భర్త రణధీర్ కపూర్ కన్యాదానం చేయనన్నాడని మరో బాంబు పేల్చింది. అటు పైన తన అత్తగారైన కృష్ణాకపూర్ పెళ్లికి రాదని ఇంకో మాటందిట. పైగా పెళ్లికి కపూర్ కుటుంబాల్లో నుంచి కూడా ఎవరూ హాజరు కారందిట. ఈ గందరగోళం చూసి తారెత్తిపోయిన అభిషేక్ పాపం, పెళ్లి సంగతిని నిరవధికంగా వాయిదా వేశాడని ఒక వర్గం అంటే, "కాదు, కరిష్మ, తన చేతికి అభీ నిశ్చితార్థం సమయంలో పెట్టిన ఉంగరం కూడా తీసి అతని కిచ్చేసి, తన ఉంగరాన్ని కూడా తనకు తిరిగివ్వమంది" అని మరో వర్గం చెప్పుకుంటున్నారు. అంతా వారికే ఎరుక!

ఎస్.



గంటలు కాచుకుని నిల్చోవాలిట! బస్సు వచ్చినా సీటు దొరకదుట. ఇంక పనిమనుషులంటారా! అస్సలు దొరకరు. దొరికినా వాళ్ల జీతాలు మనం ఇవ్వలేం! బట్టలుతికే మనిషయితే ఉండనే ఉండదు. ఒళ్లు వంచి అన్నిపనులు మనమే చేసుకోవాలిట! ఇంతా ఏడుస్తే పీతబొక్కలాంటి యిండ్లుట! గాలి వెలుతురూ రానే రాదుట! పగలే లైట్లు వేసుకోవాలి. ఫ్యాన్ ఎప్పుడూ తిరుగుతూనే ఉండాలిట!"

"అంతే కాదండీ. మీలాగా పలకరించే దిక్కులేదుట. మనకు అవసరం వచ్చినా ఎవరూ పట్టించుకోరట. ఎవరి లైఫ్ వారిదిట! హాయిగా పిన్నిగారు అంటూ మీతో కబుర్లు చెబుతున్నాను! అక్కడ పలకరిద్దామన్నా ఎవరూ ఉండరట! కాస్త టైముంటే అందరూ టీవీలకు అతుక్కుపోయి ఉంటారట!"

"ఏమ్మా! మీ కొడుకు కోడలు రమ్మనలేదా!" అని ఎవరన్నా చుప్పనాతివాళ్లు అంటే శాంతమ్మ విరుచుకుపడుతుంది వాళ్లమీద.

"అయ్యో! మేం రాంది పోమని హఠం చేశారు. పిచ్చిసన్నాసి! వాడికి నేనంటే ఎంత ఇది. ఎంత అది. దానికి మాత్రం మేమంటే వల్లమాలిన ప్రేమ. శివపార్వతుల్లా మిమ్మల్నే పూజించుకుంటాం మాకు అండగా ఉండమని కాళ్లావేళ్లా పడ్డారు. కాని ఇంత విశాలమైన ఇళ్లల్లో వుండి ఆ పిచ్చికగూళ్లల్లో బ్రతకలేమని మావారే వద్దన్నారు. మాకు తగ్గ పెద్దయిల్లు దొరికేదాకా రామని ఖండితంగా చెప్పేశారు"

వెళ్లిన ఓ నెలకు కొడుకు కోడలు వచ్చి ఓ రెండురోజులున్నారు. కొడుకు బాగా లావయ్యాడని రామారావు అనుకున్నాడు.

కోడలు లావయిందని శాంతమ్మా అనుకుంది.

"ఏరా! పెద్దయిల్లు తీసుకునే ప్రయత్నాలు ఎంతదాకా వచ్చాయి?"

"ఏదమ్మా! ఒక్కటీ సరిగా లేదు. ఇల్లు బావుంటే వాస్తు బావుండటం లేదు. అన్నీ బావుంటే సిటీకి పదిహేను కిలోమీటర్లు దూరంలో ఉండాలి! అన్నీ బాగున్నాయనుకుంటే అద్దె మూడువేలు పైనే పెట్టాలి. ఇంకేం పెట్టి తినాలి!" వాసు విచారంగా చెప్పాడు.

"అత్తగారు బ్రోకరుకు కూడా చెప్పాం! ఒక్కటీ కుదరడం లేదు" రాధ చెప్పింది.

"ట్రాన్సుఫరు వచ్చింది వాసుకు హైదరాబాద్‌కు కాదు. తల్లిచేతిలోంచి పెళ్లాంచేతిలోకి" బాధగా చెప్పాడు రామారావు.

కాలం చాలా వేగంగా దొర్లిపోతుంది సిటీలో.

కాని నత్తనడక నడుస్తున్నది రామారావు దంపతులకు.

వారాలు, నెలలు గడిచాయి. ఇప్పుడు రెండుమూడు నెలలయినా వాసు రావడం లేదు.

అంతకుముందు ఫోన్లు, ఉత్తరాలు చేసేవాడు, రాసేవాడు. ఇప్పుడూ అవీ తగ్గిపోయాయి. ఆఫీసులో చాలాబిజీగా ఉన్నానంటున్నాడు.

పెద్దిల్లు ఇంకా దొరకలేదు. ఆశగా ఇద్దరూ ఎదురు చూస్తూనే ఉన్నారు.

"రామారావు, నిన్న పని వుండి హైదరాబాద్ పోయానోయ్! దారిలో మీ వాడు కనిపిస్తే యింటికి వెళ్లాను. బాగున్నారయ్యా, అంతా బాగున్నారు. మీ వియ్యపురాలు, షడ్డకుడు అంతా బాగున్నారు" చెప్పాడు కోటేశ్వర్రావు.

"ఇల్లు బాగుందా!" రామారావు.

"ఆ! బాగానే వుంది... సిటీలో ఆమాత్రం దొరకడం కష్టంలే!"

"మా వాళ్లు ఎప్పుడొచ్చారుట అక్కడికి! ఎప్పుడు వెళతారుట!" శాంతమ్మ.

"రావడమేమిటి? అక్కడే ఉంటున్నారట. ఆరు నెలలుగా. మామగారికి ఒంట్లో బాగుండటం లేదుట. చెకప్‌ని అక్కడే ఉండిపోయారు. మాటిమాటికి ఎవరువస్తారులే అని. ఇంక వెళ్లే ప్రశ్న లేనేలేదు. వీళ్లకు తోడుగా వాళ్లు, వాళ్లకు తోడుగా వీళ్లు ఉన్నారు" చెప్పాడు కోటేశ్వర్రావు. కాఫీ తాగి చక్కా వెళ్లిపోయాడు.

కాని రామారావు, శాంతమ్మల మనస్సులు అశాంతితో నిండిపోయాయి. వియ్యపురాలు వాళ్లు అక్కడున్న సంగతి తమకు తెలియ చెప్పలేదని చాలా బాధపడ్డారు. రామారావు ఘాటుగా వాసుకు ఉత్తరం రాశాడు ఆఫీసు అడ్రస్సుకు.

"ప్రియమైన వాసుకు. ఉభయకుశలోపరి! మీ అత్తగారు మామగారు బాగున్నారా! అడిగినట్లు చెప్పు. మీ మామగారి ఆరోగ్యం ఎలావుంది. అంత చిన్నఇంట్లో మీరంతా ఎలా ఉంటున్నారు? వాళ్ల మూలంగా మీ ప్రైవసీకి యిబ్బంది కలగటం లేదా?

మాకిక్కడ చాలా బోర్ కొడుతున్నది. అనుక్షణం మీ ఇద్దరూ గుర్తుకువస్తున్నారు. కొంచెం పెద్దయిల్లు తీసుకుంటే అందరం కలిసే ఉందాం! ప్రస్తుతానికి నా పెన్షన్ సరిపోతున్నది. కనుక నీవు డబ్బు పంపకపోయినా ఏమీ అనుకోలేదు. కాని వైద్యఖర్చులు ఈమధ్య బాగా తగులుతున్నాయి. నీవు డబ్బు పంపంది మాకు యిబ్బంది అవుతుంది. ఏది ఏమైనా మేము ఒంటరితనం భరించలేకుండా ఉన్నాం. దయుంచి మమ్మల్ని తీసుకుపో...ఆశీస్సులతో... నాన్న'

మూడురోజుల్లో రామారావుకు ఓ ఉత్తరం వచ్చింది వాసునుండి.

"డియర్ ఫాదర్! అమ్మకు మీకు నమస్కారాలు! ఇక్కడంతా క్షేమం. ఇది సిటీ. యిక్కడ ఎంత డబ్బొచ్చినా సరిపోదు. క్రిందటి నెల పదివేలు మిమ్మల్ని అడుగుదామనుకుని మీ ద్గగర ఉండదేమోనని అప్పుచేశాను. ఒంటరితనాన్ని జయించండి. ఆధ్యాత్మికం చదువుకోండి మరీ బోర్ కొడితే మనవూళ్లో ఈ మధ్య ప్రారంభించబడిన వృద్ధాశ్రమంలో చేరమని నా సలహా. ఇట్లు మీ వాసు."

ఆ ఉత్తరం చూసి అవాక్కైపోయారు రామారావు ఆయన శ్రీమతి.




ఉన్నట్టుండి మళ్లీ సినిమాల్లోకి శ్రీదేవి వస్తుందనే మాట వినిపించింది. కానీ ఇప్పుడు శ్రీ అభిప్రాయం మార్చుకున్నట్టుంది. టీవీ సీరియల్స్‌కున్న ప్రజాదరణ చూశాక తనూ ఓ సీరియల్ తీద్దామనుకుంటూంది. దానికి సంబంధించిన కథల కోసం నిరంతరం ఆలోచిస్తూ బిజీబిజీగా వుందట. ముంబయి, జుహూలో వున్న తమ కూతురు జాహ్నవిని రోజూ తీసుకెళ్లి దింపటం, మళ్లీ తీసుకురావటం చేస్తూ జనానికి కనిపిస్తూ టూరిస్ట్ అట్రాక్షన్‌గా తయారైందట శ్రీ. అందరూ "అబ్బ! ఎంత అందంగా వుంది! చర్మం చూడెలా మెరిసిపోతూందో!" అని శ్రీకి వినిపించేలాగే అనుకుంటున్నారట. సీరియల్ మోజులో పడి యశ్ చోప్రా వంటి ప్రముఖదర్శకుడి చిత్రాన్ని సైతం తిరస్కరించిందట శ్రీ.

ఎన్.